**అడల్ట్స్ ఓన్లీ కథ**

**వాణిశ్రీ**

# సర్పంచ్‌గారమ్మాయి

అక్కా బావ వస్తారనీ, దసరా పండుగ ఆనందంగా గడపాలనీ హైదరాబాద్ నుంచి చింతపల్లి వచ్చిన బాలరాజుని నిరాశ ఆవరించింది, వాళ్లు రావడం లేదని తల్లి చెప్పినప్పుడు.

''రావడం లేదని నాకు ఫోన్ చెయ్యొచ్చుగా!'' చిరాకు పడ్డాడు.

''ఏం అది రాకపోతే నువ్వు రాకూడదా?'' అన్నది తల్లి.

''ఇక్కడేం తోస్తుంది నాకు? ఫ్రెండ్స్ కూడా ఎవరూ లేరు. ఎటు వాళ్లటు వెళ్లిపోయారు'' అన్నాడు.

తర్వాత బెంగుళూరు ఫోన్ చేసి అక్కను తిట్టాడు.

''నీకసలు బుద్ధి లేదు. నువ్వు రావడం లేదని నాకు ఫోన్ చెయ్యొచ్చుగా. పండుగ రష్‌లో చచ్చీ చెడి డబుల్ చార్జీ ఇచ్చి ట్రావెల్స్‌లో వచ్చాను.''

''దీపావళి వరకు అక్కడే ఉండరా! వస్తాను'' అన్నది అక్క నవ్వుతూ.

''నిన్ను నమ్మడం నాదే బుద్ధి తక్కువ'' అని ఫోన్ పెట్టేశాడు.

ఆ రోజు పగలంతా ఇంట్లో ఎట్లాగో గడిపాడు. బోర్‌కొట్టి సాయంకాలం డాక్టర్ హేమలత ఇంటికి వెళ్దామని బయల్దేరాడు. ఆమె గవర్నమెంట్ హాస్పిటల్లో పనిచేసి రిటైరైపోయి, స్వగ్రామంలో స్థిరపడిపోయింది. వరుసకు మేనత్త అవుతుంది.

ఐతే అనుకున్నదొక్కటీ, ఐనదొక్కటీ అని దారిలో వేణుగోపాలస్వామి గాలిగోపురం కనిపించేసరికి అతని కాళ్లు అటు దారితీశాయి. చిన్నప్పుడు తోటి పిల్లలతో గుడిలో ఆడుకున్న జ్ఞాపకాలు, వైభవంగా జరిగిన దేవుడి ఉత్సవాలు మనసులో మెదిలి తెలియని ఆనందాన్ని కలిగిస్తున్నాయి.


గాలిగోపురం దాటి గుడిలోకి ప్రవేశించాడు. జనమే కనిపించడం లేదు. నలుగురైదుగురు ఆడవాళ్లు గర్భగుడి చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారు.

గంట కొట్టి దేవుడిని దర్శించుకున్నాడు. పూజారి హారతి ఇచ్చి శఠగోపం పెట్టాడు. హారతి పళ్లెంలో కానుక వేసి ''పంతులుగారూ! గుళ్లో జనమే కనిపించడం లేదేం?'' అన్నాడు.

''ఇప్పుడు గుడికెవరొస్తున్నారు బాబూ! అంతా టీవీలకు అతుక్కుపోతున్నారు. ఏదైనా పండుగ వస్తేనే దేవుడు జ్ఞాపకం వస్తాడు'' అని నవ్వాడు.

బాలరాజు మండపం మీద కూర్చున్నాడు. ప్రదక్షిణలు చేస్తున్నవాళ్లని చూస్తున్నాడు.

ఆ అమ్మాయి వెన్నెల్లో మెరిసే పాలరాతి బొమ్మలా కనిపిస్తోంది. సన్నగా సన్నజాజి తీగలా



నాజూకుగా ఉన్న ఆమెను ఎక్కడో చూసినట్లుగా ఉంది. ఎవరో గుర్తుకు రావడం లేదు. ఆరో తరగతి చదువుతున్నప్పుడు ఊరి నుంచి వెళ్లిపోయాడు. ఏదో చుట్టపు చూపుగా అప్పుడప్పుడూ రావడం తప్ప ఊళ్లో ఉన్నది లేదు. చిన్నప్పుడు తనతో ఆడుకున్న పిల్లలంతా ఎక్కడెక్కడికో వెళ్లిపోయారు. ఈ అమ్మాయి కూడా ఎప్పుడో అలా తెలిసినదే అయి ఉంటుంది అనుకున్నాడు.

ఎరుపురంగు పట్టులంగా, పసుపు రంగు పైట, సూదంటురాయిలా బాలరాజు చూపుల్ని ఆకర్షిస్తున్నాయి. నల్లగా నిగనిగలాడుతున్న జడ కోడె(త్రాచులా కనిపిస్తోంది. జడగంటలు ఆమె పిరుదుల మీద నాట్యం చేస్తున్నాయి.

ఆమె (ప్రదక్షిణలు చేస్తూనే నోటితో గొణుక్కుంటున్నట్లు దొండపండు వంటి పెదవులను ముచ్చటగా కదిలిస్తోంది. తను చేస్తున్న (ప్రదక్షిణాలు లెక్కలేసుకుంటోందేమోననుకుని నవ్వుకున్నాడు.

కొంతసేపటికి ఆమెతో పాటు ఉన్న నలుగురు ఆడవాళ్లు వెళ్లిపోయారు. ఆమె ఒంటరిగా గర్భగుడి చుట్టూ (ప్రదక్షిణాలు చేస్తూనే ఉంది.

అంతా వెళ్లిపోవడంతో బాలరాజు నిర్లజ్జగా ఆమెనే తదేకంగా చూస్తున్నాడు. వయసు తెచ్చిన లావణ్యంతో మిసమిసలాడుతున్న ఆమె అందం వీక్షించడానికి అతని రెండు కళ్లూ చాలడం లేదు. ఆమె అడుగుల వెంటే అతని చూపు పరుగెత్తుతోంది. సన్నని నాజూకైన ఆమె నడుంని కళ్లతోనే కొలతలు వేస్తున్నాడు.

సిటీలో టీషర్టులు, జీన్స్ ప్యాంటుల్లో కళాకాంతులు లేని మొఖాలతో ఉన్న అమ్మాయిల్ని చూసి విసుగెత్తిన అతని కళ్లకు స్వచ్ఛమైన పల్లెపడుచు అందం అతన్ని అయస్కాంతంలా ఆకర్షిస్తోంది. గారడీ చూస్తున్నవాడిలా రెప్పలు వేయకుండా ఆమెనే వీక్షిస్తుంటే మనసంతా ఆమె సౌందర్యంతో నిండిపోయి ఆలోచనలు పొంగిపొర్లుతున్నాయి.

చూస్తుండగానే ఆకాశం సోలో సాంగ్ పాడుతున్న సినిమా హీరోయిన్‌లా క్షణాల్లో ఎరుపు, నారింజ, పసుపు, నీలం రంగుల చీరలు మార్చినట్లు మార్చేసి నలుపురంగులోకి సెటిలైపోయింది. (ప్రశాంతంగా ఉన్న వాతావరణం అల్లకల్లోలంగా మారిపోతున్న సూచనలు కనిపించాయి. ధ్వజస్తంభం గంటలు గణగణ (మోగుతున్నాయి. నల్లటి మబ్బులు ఏనుగుల మందలా తరుముకొస్తున్నాయి. సన్నగా గాలి మొదలైంది. గుడి ఆవరణలో కొబ్బరిచెట్లు వయ్యారంగా ఊగుతున్నాయి.

సన్నగా తుంపరలు మొదలయ్యాయి. వర్షం వచ్చేట్లుందని ఊహించి మండపంలో నుంచి లేచాడు బాలరాజు. కానీ ఆమె ఇంకా బొంగరంలా తిరుగుతూనే ఉంది. వాతావరణం మార్పులు గమనిస్తున్నట్లు లేదు. గమనించినా తన టార్గెట్ పూర్తి కానందున (ప్రదక్షిణలు కొనసాగిస్తున్నదేమో? వర్షం ఏం చేస్తుంది? కాసేపటికి తగ్గిపోతుందనే ధీమా ఏమో?

ఆమె బయల్దేరితే తను కూడా ఆమె వెంట ఊళ్లోకి ఫాలో అవ్వొచ్చు అనే ఆలోచనతో అలాగే నిలబడ్డాడు. కానీ ఆమె ఇప్పట్లో గుడి వదిలేటట్లు కనిపించ లేదు.

మండపం దిగి వచ్చిన అతని వైపు ఓరగా చూసిందామె. బాలరాజు ఆకాశం వైపు చెయ్యెత్తి చూపించాడు. వర్షం వస్తున్నదని సైగ చేశాడు. ఆమె నిర్లక్ష్యంగా తల ఎగరేసి ముందుకు సాగిపోయింది.


ఈమెతో పెట్టుకుంటే తను వర్షంలో తడవడం ఖాయం అని సౌందర్య వీక్షణకు స్వస్తి చెప్పి గుడిలో నుంచి బైటపడ్డాడు.

గుడికి ఇల్లు దూరమే. వడివడిగా నడవడం మొదలుపెట్టాడు. చిన్న చిన్న చినుకులుగా మొదలైన వర్షం ఉధృతమైంది. జోరున కురవసాగింది. పరుగుదీశాడు. ఎంత పరిగెత్తినా ఇంటికి చేరుకోవడం అసాధ్యమనిపించిరది. కళ్లు జిగేలుమనిపిస్తున్నాయి మెరుపులు. ఉరిమినప్పుడల్లా ఫెళఫెళార్భాటాలకు కాలి(క్రింది భూమి కంపించినట్లు గజగజ వణకుతోంది.

అటూ ఇటూ చూసి బాపినీడుగారి మామిడితోటలోకి పరిగెత్తాడు. తోటలో ఉన్న పెంకుటిల్లు గడియ తీసి లోపలకు (ప్రవేశించాడు. అందులో తోటమాలి ఉండేవాడు. మామిడి సీజన్ కాకపోవడం

## మారిన అశిన్ తీరు!

కేరళ కుట్టి అశిన్ తెలుగు సినిమాల ద్వారా వెండితెరకి పరిచయమై ఇప్పుడు తమిళంలోనూ బిజీ స్టార్ అయింది. తమిళంలో 'పోకిరి' (తెలుగు పోకిరికి రీమేక్) హిట్టయ్యాక మరింత (క్రేజ్ పెరిగిందామెకు. తన (క్రేజ్ పెరగడంతోపాటు ఆమెలోనూ మార్పు వచ్చిందంటున్నారు సినీవాలాలు. తన రెమ్యునరేషన్‌ని అశిన్ అమాంతం పెంచేసిందిట. ఆ అంకె విన్న నిర్మాతలంతా గుట్టుచప్పుడు కాకుండా వెనక్కి వెళ్లిపోతున్నారట ఆమె బదులు మరో హీరోయిన్ని వెతుక్కుందామని. ఇప్పుడు బాలీవుడ్‌లోకి కూడా ('హిందీ గజిని') వెళుతోంది అశిన్. (ప్రెస్‌కి కూడా దూరంగా వుంటూ, పారితోషికాన్ని బాగా డిమాండ్ చేస్తూ, ఏమడిగినా మా నాన్నని అడగండి అంటూ తప్పించుకుంటూ వింతగా మాట్లాడుతోన్న అశిన్ తీరుకు సినీజనాలంతా ముక్కున వేలేసుకుంటున్నారట.



వల్ల కాబోలు ఎవరూ లేరు. కర్చీఫ్‌తో ముఖం తుడుచుకుని అలాగే నిల్చున్నాడు.

కొంతసేపటికి నెత్తిన కొంగు కప్పుకుని వర్షంలో తడుస్తూ పరిగెత్తుకొస్తున్న ఆమెను చూసి అతని కళ్లు మెరిశాయి. తీగ మెరుపుల కాంతిలో మందార పువ్వు, గుమ్మడి పువ్వు కలిసి కట్టుగా వస్తున్నట్లుగా ఎర్ర పరికిణీ, పసుపు ఓణీతో ఉన్న ఆమె సరాసరి పెంకుటింట్లోకి వచ్చేసింది. కొంగుతో తడిసిన ముఖం తుడుచుకుంటోంది.

''నేను ముందే చెప్పాగా వర్షం రాబోతున్నదని'' అన్నాడు బాలరాజు.

ఆమె మెరుపుల వెలుగులో బాలరాజుని హఠాత్తుగా గమనించి ఉలిక్కిపడింది. వెంటనే సర్దుకుని ''ఏయ్! ఎవరు నువ్వు?'' అన్నది.

బాలరాజు సమాధానం చెప్పలేదు. ఆమెను అంత దగ్గరగా చూస్తున్నందుకేమో మనసు ఆనందంతో గెంతులు వేస్తోంది. పరవశత్వంతో శరీరం పులకరిస్తోంది. ఆమెతో తనకు ఎప్పుడో దగ్గరితనం ఉన్నట్లనిపించి సంతోషం కలిగింది.

వరుసగా మెరుస్తున్న మెరుపుల వెలుగులో పోతపోసిన సౌందర్యంలోని సోయగాన్ని, లావణ్యాన్ని ఆశగా ఆస్వాదిస్తూ అనిర్వచనీయమైన ఆనందాన్ని అనుభవిస్తూ గుడ్లప్పగించి ఆమెనే చూస్తూ ఉండిపోయాడు.

మెరుపు మాయమైనప్పుడు చిమ్మచీకటి. ఆమె ఆకారం లీలగా కనిపిస్తోంది.

''ఎవర్నువ్వు? మాట్లాడవేం?'' గద్దిస్తున్నట్లు అన్నదామె.

ఈ చీకట్లో, వర్షంలో ఒంటరిగా ఉన్న మగాడికి ఏమాత్రం భయపడకుండా దబాయిస్తుందే ఈ పిల్ల అనుకున్నాడు. ఆమె గుండె ధైర్యానికి అప్రతిభుడయ్యాడు.

''నేనే'' అన్నాడు.

''నేనే అంటే? నువ్వేమైనా చిరంజీవివా? నాగార్జునవా? పెద్ద హీరోలా నేనే అంటున్నావే'' అన్నది వేళాకోళం చేస్తూ.

అబ్బో గడుసుదే అనుకున్నాడు బాలరాజు.

''ఏంటి పెద్ద దబాయిస్తున్నావ్? నువ్వెవరివో ముందు చెప్పు?'' అన్నాడు బాలరాజు.

''ఈ ఊళ్లో నేనెవరో తెలియనోళ్లున్నారా? ఏ ఊరు బాబూ మనది?'' పరిహాసంగా అన్నది.

''అబ్బో అంత పాపులర్ ఫిగరా తమరు?'' హేళనగా అన్నాడు.

''ఔను.. డౌటా? ఇంతకీ ఏ ఊరు తమది? ఈ ఊరోడివి మాత్రం కాదు.''

''తప్పులో కాలేశావ్! మాది ఈ ఊరే.''

''ఈ ఊరా?''

''అవును.''

''చూసినట్లు లేదే. ఎవరబ్బాయివి?''

''అంకినీడుగారబ్బాయిని.''

ఆమె కొంతసేపు మౌనం వహించింది.

''నువ్వెవరివో చెప్పలేదే? ఎవరమ్మాయివి?'' రెట్టించాడు బాలరాజు.

''సర్పంచ్‌గారమ్మాయిని'' హీన స్వరంతో అన్నది. మాటల్లో ఇదివరకటి ఫోర్స్ లేదు. అంకినీడు ఎవరో ఆమెకు తెలిసే ఉంటుంది.

''సర్పంచా? ఆయనెవరు?'' అన్నాడు.

''ఈ ఊరి సర్పంచ్ ఎవరో తెలీదా నీకు? పైగా ఈ ఊరివాడినంటున్నావ్?'' అన్నదామె.

''సర్పంచ్ ఏమన్నా చిరంజీవా? నాగార్జునా? తెలియడానికి. సర్పంచ్ అంటే పెద్ద గొప్పా? స్టేట్‌లో వేలకొద్దీ సర్పంచ్‌లున్నారు. రూపాయికి వందమంది'' వెటకారంగా అన్నాడు.

''హు.. ఊళ్లో ఉండవు కాబట్టి తేలిగ్గా మాట్లాడుతున్నావు. ఇక్కడుంటే సర్పంచ్ పవరేంటో తెలుస్తుంది'' ఉక్రోషంగా అన్నది.

''ఆ.. బోడి పవరు. కూలి పని చేసుకుంటున్న సర్పంచ్‌ల గురించి పేపర్లో రాశారు.''

ఆమె ఉడుక్కుని మాట్లాడలేదు.

వర్షం జల్లు విసురుగా కొడుతోంది గుమ్మంలో నుంచి.

గదిలోపల అంతా తడిసి పోయేట్లుందని గ్రహించిన అతను తలుపు మూసి గడిపెట్టాడు.

''ఏయ్! ఏంటది? తలుపు వేశావెందుకు?'' ఆందోళనతో అన్నది.

''కనపడ్డంలా! వాన... జల్లు కొడుతోంది.''

''ఐతే ఏంటి... తియ్యి...!'' కమాండ్ చేస్తూ అన్నది.

''భయమా? నిన్నేం తినెయ్యన్లే...!'' నవ్వుతూ అని తలుపు బార్లా తీశాడు.

ఆమె మాట్లాడలేదు.

కాలం కదిలిపోతూ ఉంది. వర్షం పెరుగుతోందే తప్ప తగ్గడం లేదు. ఆ చిన్న గదిలో అటూ ఇటూ పచార్లు చేశాడు.

గదిలో ఒక మూలగా వెళ్లి గోడకి ఆనుకుని కూలబడ్డాడు.

గాలి హోరుకి గుమ్మం తలుపులు టప... టపా కొట్టుకుంటున్నాయి. గాలి వానజల్లుల్ని మోసుకొస్తూ గది మూల మూలలకు వెదజల్లుతోంది.

అతను లేచి నిల్చున్నాడు.

''గదంతా తడిసిపోతోంది. తలుపులు వెయ్యనా?'' అన్నాడు.

ఆమె మాట్లాడలేదు.

''మాట్లాడవేం?'' రెట్టించాడు.

'ఊఁ...'' అన్నది నెమ్మదిగా.

బాలరాజు తలుపులు మూసి గడి పెట్టాడు. ఒక మూల కూర్చున్నాడు. చిమ్మచీకటి. రేడియమ్ డైల్ వాచ్‌లో టైమ్ చూశాడు. ఎనిమిది దాటింది.

కాలం వర్షంలో ఐక్యమైపోతూ ఉంది.

బాలరాజు కడుపులో ఎలుకలు పరిగెత్తుతున్నాయి. గుడికి బయల్దేరే ముందు ''పెసరట్లు వేస్తాను తినరా'' అని తల్లి ప్రాధేయపడింది. ఇప్పుడు అవి తింటే రాత్రికి సరిగా ఆకలి వెయ్యదని తిననన్నాడు. ఎంత పొరపాటైంది? అమ్మ చెప్పినట్లు విని, వేడి వేడి నేతి పెసరట్లు తిని ఉంటే ఆకలి బాధ ఉండేది కాదు. అమ్మ మాట విననందుకు చింతించాడు.

''వర్షం తగ్గేది ఎప్పుడు? తను ఇంటికెళ్లి భోజనం చేసేదెప్పుడు?'' బాలరాజు నిట్టూర్చాడు.


పై నుంచి నీళ్లు ధారగా కారుతున్నాయి. పెంకులతో కప్పిన గదంతా కారుతోంది. బాలరాజు లేచి నిల్చున్నాడు. అవతలకు జరిగాడు. ఆమె నెత్తిన కూడా నీటి చుక్కలు పడుతున్నాయేమో లేచింది. ఇద్దరూ పక్కపక్కనే కూర్చోవాల్సి వచ్చింది. అక్కడే కాస్త పొడిగా ఉంది.

''బాపినీడు పీనాసోడి మాదిరిగా ఉన్నాడే! పెంకులు కప్పించి ఎన్నాళ్లయిందో?'' గొణిగినట్లు అన్నాడు.

''ఏయ్! జాగ్రత్తగా మాట్లాడు. మా నాన్న పీనాసోడేం కాదు'' విసురుగా అన్నది ఆమె.

''ఓహో.. నువ్వు బాపినీడు కూతురివా! ఐతే ఈ ఊరికి ఇప్పుడు మీ నాన్న సర్పంచ్ అన్నమాట'' అన్నాడు.

''ఇప్పుడైనా తెలిసిందా?''



''తెలిసిందిలే సుద్దా!''

''ఏయ్! సుద్దేంటి? నా పేరు సుధారాణి.''

''చిన్నప్పుడు సుద్దనే ఏడిపించేవాడినిగా!''

''అది వేరు. ఇప్పుడూ అట్లాగే పిలుస్తావా?''

''ఔను. ముద్దు పేర్లు మారవమ్మా!''

''అంతేనా కోతిరాజూ! నిన్నలాగే పిల్చేదాన్నిగా!''

''ఏయ్! బాలరాజు అను.''

''ముందు నువ్వు సుధారాణి అను.''

''ఇప్పుడు కాదు.''

''ఏం?''

''ఒకరి పేరు మరొకరు ఎప్పుడు చెప్పుకుంటారు?''

''ఎప్పుడేం?''

''పెళ్లయి అత్తారింటికి తొలిసారి వెళ్లి గుమ్మం దాటేటప్పుడు.'' కొంటెగా అన్నాడు బాలరాజు.

''ఏయ్! కోతి మొఖం. నీతో నాకు పెళ్లేంటి?'' అన్నది సుధ.

''పల్లెటూరి పిల్లను చేసుకోవడానికి నేనేం పిచ్చోడిని కాను.''

''ఆ.. పెద్ద బస్తీలో పుట్టావులే.''

''పుట్టకపోయినా పెరిగాను.''

''గొప్పేలే...'' అన్నది సుధారాణి.

తర్వాత ఆమెకు ఏం మాట్లాడాలో తోచలేదు. అపరిచితుడనుకున్న యువకుడు బాల్య స్నేహితుడే అని తెలిసిన తర్వాత చిన్నప్పటి కొంటె సంఘటనకు, ఆడుకున్న ఆటలు గుర్తొచ్చి అనిర్వచనీయమైన ఆనందం ఏదో కలుగుతోంది.

సుధ జడలోని సంపెంగ పువ్వు పరిమళం అతని నాసికకు సోకి మత్తు కలిగిస్తుంటే, కొంచెం పక్కకు జరిగి ఆమె జడ మీదకు వాలిపోయాడు. సంపెంగ అతని ముక్కును తగిలింది. దీర్ఘంగా ఆఘ్రాణించాడు. పట్టుకుచ్చులాంటి మెత్తటి వెంట్రుకలు అతని ముఖానికి తగులుతూ గిలిగింతలు పెడుతున్నాయి.

''ఏయ్! ఏం చేస్తున్నావ్?'' గోముగా అన్నది సుధ.

''సంపెంగ పువ్వు వాసన చూస్తున్నా! ఎన్నాళ్లయిందో సంపెంగ వాసన చూసి. మీ ఇంట్లో సంపెంగ చెట్టు ఉందా?''

''ఇంట్లో కాదు. గుళ్లో ఉంది.''

''నాకు భలే ఇష్టం.''

''నాక్కూడా...!'' అన్నది.

''మన ఇష్టాలు కలుస్తున్నాయే..!'' నెమ్మదిగా అన్నాడు.

''ఏయ్ కోతీ!...'' అని అతని తల మీద మొట్టికాయి వేసి ''నువ్వు కోతిలా జామ చెట్లెక్కడం నాకూ గుర్తొస్తోంది'' అన్నది.

సుధ మొట్టికాయ వెయ్యగానే ఇక తను చొరవ చెయ్యొచ్చునీ, అదే గ్రీన్ సిగ్నలనీ గ్రహించిన బాలరాజు గలగలలాడుతున్న గాజుల చేతిని లాఘవంగా పట్టుకుని మీదకు లాక్కున్నాడు. సుధ గువ్వలా అతని ఒడిలో ఒదిగిపోయింది. రెండు చేతులతో ఆమెను చుట్టేసి హత్తుకున్నాడు.

చీకట్లో కనిపించడం లేదుగానీ అంతక్రితమే చూసిన ఆమె జఘన సౌందర్యం, వక్షోజాల వయ్యారం, నడుం లావణ్యం, నడక సొగసు గుర్తొచ్చి యవ్వనం ఒళ్లు విరిచింది. నరాలు జివ్వుమంటున్నాయి.

చల్లగా తగులుతున్న గాలి మలయమారుతంలా మారిపోయి ఉద్రేకపరుస్తుంటే మరింత గాఢంగా హత్తుకున్నాడు.

''చలి పోయింది కదూ..!'' చెవిలో గుసగుసలాడాడు.

''ఊ..'' మత్తుగా మూలిగింది.

బాలరాజులో కోరికలు మోహనరాగాలు వాయించసాగాయి. ఆమె ముఖం మీదకు వంగి పెదవుల మీద తన పెదవులతో సున్నితంగా అద్దాడు. ఆమె అధరాలు పువ్వులా విచ్చుకున్నాయి. ఇద్దరూ తొలిముద్దులోని హాయినీ, అధరామృతాన్ని గ్రోలుతూ మైమరచిపోయారు.

ఇంతలో ఎవరో తలుపులు దబదబ బాదుతున్న చప్పుడైంది. సుధ తేరుకుని తలుపు తీసింది. చేతుల్లో టార్చిలైట్లు పట్టుకుని, గొడుగు తీసుకొచ్చిన మనుషులు కనిపించారు.

''ఇక్కడున్నారా అమ్మాయిగారూ! ఎతకలేక చస్తున్నాం'' అని వాళ్లు బాలరాజు వైపు ఆశ్చర్యంగా చూశారు.

సుధ వాళ్లతో వెళ్లిపోతూ ఒకసారి వెనక్కి తిరిగి చూసి చిరునవ్వు నవ్వి చెయ్యి ఊపింది.

మర్నాడు మేనత్త హేమలతతో సుధ గురించి అడిగాడు.

''సుధ నాకు బాగా నచ్చింది అత్తా!'' అన్నాడు.

హేమలత నవ్వింది.

''అదేదో సినిమాలోలా మీ నాన్నా, బాపినీడుల మధ్య శత్రుత్వం ఉంది. ఇన్నాళ్లూ ఊళ్లో మీ నాన్న ఏకగ్రీవంగా సర్పంచ్ పదవికి ఎన్నికవుతూ ఉన్నాడు. ఈసారి బాపినీడు పోటీకి నిలబడి మీ నాన్నను ఓడించి సర్పంచయ్యాడు. ఇప్పుడు ఊరు వాళ్లిద్దరి వర్గాల మధ్య మండుతోంది'' అన్నది.

''మరెలా?''

''నీ పెళ్లి సుధతో జరగడం అంత ఈజీ కాదు. వాళ్లిద్దరిలో ఎవరో ఒకరు రాజీపడితేగానీ కుదరదు'' అన్నది హేమలత.

బాలరాజు నిరాశపడ్డాడు.

''అత్తా! నా పెళ్లి జరగాలంటే వాళ్లకి రాజీ చెయ్యాలి. అంతేగదా! అందుకు నువ్వే సమర్థురాలివి. ఇద్దరికీ నువ్వు కావాల్సినదానివి'' అన్నాడు.

హేమలత నవ్వి ''చూద్దాం'' అన్నది.

★ ★ ★

హైదరాబాద్ వెళ్లిపోయిన బాలరాజుకి సుధ జ్ఞాపకం వస్తూనే ఉంది. వర్షం కురిసిన రాత్రి సుధతో సాన్నిహిత్యం, తొలిముద్దులో మాధుర్యం, సంపంగి పువ్వు పరిమళంతో కలగలిసి ఆమె శరీరం నుంచి వచ్చిన సువాసన, ఆమె స్నిగ్ధ ముగ్ధ మనోహర సౌందర్యం గుర్తొస్తున్నాయి. సుధ తనకి కావాలి.

ఒకరోజు హేమలత ఫోన్ చేసింది.

''అల్లుడూ నీ పిజ్జా విరిగి వెన్నలో పడింది. మీ నాన్నకి బాపినీడుకి రాజీ చేశాను.''

''ఎలా?'' ఆనందంతో అడిగాడు.

''సుధ వాళ్లమ్మతో నీ గురించి చెప్పింది. కూతురు ఇష్టం గురించి ఆమె బాపినీడుకి చెప్పింది. ముందు మండిపడ్డా, తర్వాత నీ ఉద్యోగం చూసి మెత్తబడ్డాడు. నేనీ లోపల వచ్చే ఎన్నికలలో బాపినీడు సర్పంచ్‌గా నిలబడకుండా మళ్లీ మీ నాన్ననే ఎన్నుకునేందుకు ఒప్పించాను. పదవీ వ్యామోహంతో మీ నాన్న గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు'' చెప్పింది హేమలత.

బాలరాజు ఎగిరి గంతేసి, హృదయంలో మంగళ వాయిద్యాలు మోగుతుండగా ఊరికి బయల్దేరాడు.

☆

